ఆంధ్రపత్రిక ✡ సారస్వతానుబంధం

1952 సం॥ అక్టోబరునెల 26-వ తేదీ, ఆదివారము

చేనేత పరిశ్రమ బ్రతికివుండాలంటే పడుగులతయారీకేంద్రాలనుస్థాపించాలి

తాత్కాలిక సౌకర్యాలవల్ల ప్రయోజనం వుండదు

శ్రీ కె. యస్. శర్మ

హిందూదేశములో వ్యవసాయము చేనేతపరిశ్రమ యీ రెండు కీలకమైన వృత్తులు. వ్యవసాయము తరువాత చేనేత పరిశ్రమవలన అసంఖ్యాకులగు ప్రజలు జీవించుచున్నారు. ఆహారమువలెనే బట్టకూడ ప్రజల కత్యవసరమైనది. 19 వ శతాబ్దమువరకు చేనేత పారిశ్రామికులు మనదేశపు ప్రజలకు అవసరమైన బట్టలను తయారుచేయుటయేగాక యితర దేశములకుగూడ బట్టల నెగుమతి చేయుచుండెడివారు. యంత్రముల సహాయము చేతి నూలు వడుకుట, బట్టలు నేయుట, యెప్పుడైతే ప్రారంభమయినదో అప్పటినుండియు చేనేత పరిశ్రమకు తొలుదొలత కొంచెముగా యెర్పడిన పోటీ రానురాను తీవ్రమైనది. మన దేశములో క్రమక్రమేణా నూలువడుకు మిల్లులు, బట్టలను నేయుమిల్లులు, అన్నప్రాంతములలోను స్థాపింపబడినవి. విదేశములనుండి వస్త్రములు నానావిధములైన బట్టలను దిగుమతి చేయుచున్నారు. ఈ కారణములచే నేతబట్టకు గిరాకీ తగ్గనారంభించి, ప్రస్తుతము ప్రబలమైనది. యంత్రముల సహాయముచే తయారు చేయబడుటచే మిల్లుబట్టలు చౌకగా నుండుటయేగాక చూచుట కందము గానుండుటచే రానురాను చేనేతబట్టల అమ్మకము తగ్గుట ప్రారంభమాయెను.

చేనేత పరిశ్రమచే అనేకులు జీవించుచుండుటచేత దానిని అభివృద్ధి పరచుటకై ప్రభుత్వమువారు మరమగ్గము, డాబీ మెదలగు నూతన పరికరముల యొక్క ఉపయోగములను పారిశ్రామికులకుచూపిరి. అన్నిప్రాంతములలోను యిప్పుడు మరమగ్గములు పడుగువిసరు యంత్రములు డాబీలు వాడుకలో నున్నవి. ప్రభుత్వమువారు నేతకు మాత్రము క్రొత్త పరికరమును, సూచించిరేగాని మిక్కిలి పాడవగు పడుగులు తయారుచేయుటకు, నూలు సరిచేయుటకు నూతన విధానములు సూచించలేదు. ఆ కారణముచే, నేతగాండ్రు యిప్పటికీ సరిచేయుటకు పురాతన పద్ధతినే అవలంబించుచున్నారు. పరిశ్రమను అభివృద్ధిచేయవలెనన్న పరిశ్రమకు చెందిన అన్ని పనులకు నూతన విధానములను, నూతన పరికరములను వాడవలెను. లేనియెడల పరిశ్రమ సర్వతోముఖ అభివృద్ధి చెందజాలదు. కొన్ని పనులకు నూతన పద్ధతులను అవలంబించుటవలన కలిగిన లాభము పురాతన విధానములవలన కెడిపోవును. ప్రస్తుతము చేనేత గృహపరిశ్రమ యీ కారణముచేతనే మిల్లుబట్టల పోటికి తాళ లేకున్నది. ఖరీదులలో వ్యత్యాసముచేతను తదితర కారణములవలన తయారైన చేనేతబట్ట అమ్ముడుబడలేదు. చేనేతపారిశ్రామికులకు దుష్టపరిస్థితి యేర్పడినది. పరిశ్రమ నుద్ధరించుటకు యిచేవల అనేక సూచనలు చేయబడుచున్నవి. ప్రతిదినము యీ పరిశ్రమ విషయమై దినపత్రికలలో వ్యాసములు వ్రాయబడుచున్నవి. ఉన్నతాధికారులను కలుసుకొనుటకు రాయబారములు పెట్టుచున్నవి.

పరిశ్రమయొక్క ప్రస్తుత ఆర్థిక దుస్థితిని తొలగించుటకు చేనేత మగ్గములకు భోవకులు, చీరలు నేయుట ప్రత్యేకింపబడవలెను సూచనలందుచూ చేయుచున్నారు. మిల్లులలో యీ రెండురకముల బట్టలు నేయకుండ ఆపుచేసినచో నేతగాండ్ర ఆర్థికదుస్థితి బాగుపడునని సూచనలు చేయువారియొక్క గట్టినమ్మకము. చీరలు, భోవతులు నేయుట ప్రత్యేకింపబడిన పరిశ్రమకు తాత్కాలికముగా లాభము చేకూరినప్పటికి చేకూరినచేకూరవచ్చును గాని. శాశ్వతలాభము చేకూరజాలదు. ఇట్టి సూచనలు యింతకుముందు యెన్నియో చేయబడినవి. అవి అమలుజరుపబడెను. పరిశ్రమకు పోటి యెప్పటివలెనే నిలిచినది.

చేనేత పారిశ్రామికులు, మరమగ్గములు, అసుముర్లు, డాబీలువగైరా పరికరముల నుపయోగించినా, మిల్లు బట్టలపోటి తగ్గనపుడు పరిశ్రమ అభివృద్ధికై పరపతిసంఘములు అత్యావసరమని చెప్పసాగిరి. దేశమునందంతటను పరపతిసంఘములు స్థాపింపబడెను. మన రాజధానిలో కేంద్ర పరిషత్తు యొకటి స్థాపింపబడెను. యుద్ధమునకు పూర్వము యీ పరపతిసంఘములు లాభనాటిగా పనిచేయలేదు. అవి పనిచేయుటకు ధనరూపమున సెలసెలా "సబ్సిడీలను" యిచ్చుచుండిరి. సంఘములు నూటికి 90 పాళ్లు నష్టముగా పనిచేయుచుండెను. తరువాతి కొన్ని రకములబట్టలు చేనేతమగ్గములకు కేటాయించమనిరి. అదియు జరుపబడెను. పరపతిసంఘములలో చేయుటకు నేతగాండ్రకు అప్పులు యివ్వబడెను. పైపనులచే లాభము చేకూరలేదు సరిగదా. యుద్ధసమయములో సంపాదించిన లాభములు తగ్గుటయేగాక కొన్ని సంఘములు నష్టముగా పనిచేయుచున్నవి. ఎప్పటికప్పుడు కావలసిన సౌకర్యములన్నియు చేయబడుచున్నను చేనేత పరిశ్రమయొక్క ఆర్థిక పరిస్థితి యథాతథింగా నుండుటకు కారణములు వేరుగా నుండగా చీరలు భోవతులు తయారుచేసినంత మాత్రాన చేనేతకు కేటాయించుటవలన మాత్రము స్థితి బాగుపడునా? క్షామనివారణార్థము దత్తిమండలములలో యేటేటా లక్షలకొలది ద్రవ్యమును ప్రభుత్వమువారు ప్రజలకు చిల్లరసమలు కల్పించుటకు ప్రయాసుచేయుచున్నారు. క్షామనివారణార్థము శాశ్వతముగా జలాశయములను నిర్మించిన క్షామనివారణము జరుగునే కానీ చిన్నచిన్న పనులవలన తగ్గునా? అదే విధముగా చేనేతపరిశ్రమ మిల్లుపోటికి ఆగవలెనన్న, వారు ప్రస్తుతము అవలంబించు పద్ధతులను మార్చుకొనవలసియున్నది. బట్టలమిల్లులు దేశములో మనవారలచేత నే స్థాపింపబడినవి. ఇతరుల పెట్టుబడికాదు. కార్మికులు మనవారే. నూతనచట్టము ప్రకారము యెవరికి యిష్టమునపని వారు చేసుకొనవచ్చును. ఈ పని చేయవద్దు అనుట పద్ధతి విరుద్ధమేమో. ఒకరికి సహాయము చేయుటకు ఇంకొకరికి నష్టము కలగకూడదు.

చేనేత పరిశ్రమకు యెన్నటికీ దేశీయబట్టల మిల్లుపోటియును విదేశములనుండి దిగుమతియగు బట్టలపోటియును వుండియే తీరును. ఈవిషయము నేత పరిశ్రమికులు గుర్తించవలెను. మిల్లులలో చీరలు భోవతులు తయారుచేయుకూడని నిర్బంధించినచో మిల్లు యజమానులు మల్లుతానులు అన్ని రకములలోను తయారుచేసి మార్కెట్టులో పెట్టెదరు. ఈ బట్టలను చలువచేసి అద్దకము చేసి (Block priting) చీరలుగాను భోవతులుగాను మార్చవచ్చును. నూటికి తొంభైశాతం తమకు కావలసిన వస్తువులను కొనునపుడు ముఖ్యముగా వస్తువులయొక్క ధరలను గమనించెదరు. యంత్రములసహాయముచే తయారగు చౌకమిల్లు బట్టలనే కొనెదరుగాని ఖరీదు యెక్కువగు చేనేత బట్టను కొనునారు చాల తక్కువ. కాబట్టి చేనేతపరిశ్రమ మిల్లుపోటికి తట్టుకోవలెనన్న మిల్లుబట్టకు చేనేత బట్టకు ధరలలో వ్యత్యాసమెక్కువగా యుండకూడదు. చేనేతపరిశ్రామికులు ప్రస్తుతము అవలంబించుచున్న సరిచేయు విధానములను మానుటవల్లను, చిన్నచిన్న పడుగులు వాడుటకు బదులు పొడుగాటి పడుగులు ఉపయోగించుటచేత నేతబట్టయొక్క ఖరీదు తగ్గించుటకు అవకాశము గలదు.

బట్టలమిల్లులలో అన్నిపనులూ యంత్రముల సహాయముచేత జరుగును. కాలముయొక్క ప్రాముఖ్యతను విజ్ఞానులు పూర్తిగా గ్రహించి ప్రతి చిన్న పని చేయుటకు అనువగు యంత్రములు నిర్మాణముచేసిరి. మిల్లు కార్మికులు, యంత్రములయొక్క పనిని గమనించుట తప్ప నిర్మాణ క్రమములో వారి పని తక్కువ. పనులు చేయుపని యొకయంత్రము తక్కువ కాలములో చేయును. నూలుచుట్టుట, చుట్టిన నూలు పడుగులుగా తయారుచేయుట తయారైన పడుగులకు గంజిపెట్టి సరిచేయుట సరిచేయబడిన పడుగులను మగ్గములలో నేయుట-నిద్దముచేయుట యీ మొదలగు పనులన్నియు, యంత్రములే చేయును. ఒక నేత యంత్రములో రోజుకు రమారమి 50 గజముల బట్ట తయారగును. ఒక కార్మికుడు రెండుమూడు మగ్గములమీద పనిని సులువుగా గమనించగలడు. ఇది మిల్లులలో జరుగువిధానము. పెక్కుమంది చేనేత కార్మికులకు పై విషయములు తెలియవు.

చేనేత కార్మికులకు నేయుటకు మరమగ్గము సూచింపబడినదే గాని నూలు చుట్టుటకు పడుగులు సరిచేయుటకు కొత్తపద్ధతులు లేవు. ఆ కారణముచే పాతవిధానములనే అవలంబించుచున్నారు. కొన్నిజిల్లాలలో ముతక, మధ్యరకముల నూలుతో, పొడుగాటి పడుగులను సరిచేసుకొనుచున్నారేగాని, ఆంధ్రజిల్లాలలో 40 గజములకు మించని చిన్న పడుగులనే వాడుచున్నారు. పడుగులను సరిచేయుటకు చేనేతకార్మికులు యెక్కువకాలమును వ్యయపరచుచున్నారు. వారికి వేరే మార్గములేదు. కార్మికుడు తపస్సు అవసరము పడుగు తానే సరిచేసుకోవలెను. కాబట్టి తాను నెలకోజులూ మగ్గము అపకుండా నేయుటకు అవకాశము లేదు. నెలలో రమారమి 15 రోజులు నేయుటకు మిగతా 15రోజులు పడుగులకు గంజిపెట్టుటకు నేతగాండ్రు వుపయోగించుచున్నారు. నె 20 రు పడుగు నెళలతో నేయబడు బట్ట నేతగాడు నెలకు కనీసము 250 గజములు తయారు చేయవలెను. గాని తనంతట తాను పడుగు సరిచేసుకోవలెను. కాబట్టి తాను నెలకు ప్రస్తుతము 150x గజముల బట్టకం దెయెక్కువ నేయలేకుండాయున్నాడు. నేలగాండ్ర పరపతిసంఘముల వుత్పత్తి పట్టీలను పరీక్షించినచో యీ విషయము నిజమని తేలును. 150 గజములు నేసి అందువలన వచ్చినకూలితో శ్రామికుడు తన కుటుంబమును పోషించవలెను. గజమునకు కనీసము నాలుగు అణాలు కూలిగిట్టవలెను. పనివాడు నెలకు 300 గజములు బట్ట తయారు చేయగలిగినచో గజమునకు అణన్నర తక్కువ అయినా తాను యిదివరకు మా మాలుగా సంపాదించే కూలికంటే యెక్కువ సంపాదించుచు బట్టఖరీదులో గజమునకు అణన్నర తగ్గించుటకు వీలుండును. మరియొక మగ్గము పెట్టుకొనుటకు వీలగు పరిస్థితులను మనము కల్పించిన, చేనేతకార్మికుని ఆదాయము పెరుగుటయేగాక బట్ట ఖరీదును తగ్గించుటకు వీలగును.

చేనేత కార్మికులు కాలముయొక్క ప్రాముఖ్యతను ముఖ్యముగా గ్రహించవలెను. కుటుంబ యజమానియు సామర్థ్యముగల తదితరులును కాలమునంతా నేయుటయందే ఉపయోగించి, యెక్కువబట్టను తయారు చేయవలయును. అందువలన కుటుంబ ఆదాయము పెరుగుటయేకాక చేనేతబట్టను చౌకచేయుటకు వీలగును. చౌకగా నుండుటచే బట్ట సులువుగా విడుదల అగును. పడుగులను సరిచేయుటవల్ల, చేసిన పడుగులు అల్లు పట్టుటవల్ల, కుదుచ పడుగులను వాడుటవల్ల, ప్రస్తుతము పారిశ్రామికులు వాడుకొన్నిపనియుట్లు చేత, 15,000 మగ్గములుగల ప్రతి శెంటరుకు సంవత్సరమునకు రమారమి రూ. 3,50,000 లు నష్టము కలుగుచున్నదని అంచనా వేయబడినది. పదిహేను వందలుగల సెంటర్లు మన యొక్క ప్రసిడెన్సీలో యెన్నియో గలవు. పైపేర్కొనిన పురాతన పద్ధతులవలన గలుగునష్టము అపారము. వుత్పత్తి తక్కువగుటచే బట్టఖరీదు యెక్కువగుచున్నది. ఈ దిగువ సూచింపబడిన పద్ధతులను అవలంబించుచో చేనేత కుటుంబీకునియొక్క ఆదాయము పెరుగుటయేకాక చేనేతబట్టను తక్కువధరలకుఅమ్ముటకు వీలుండును. దరి తగ్గించినపుడే బట్ట విడుదల సులభము.

చేనేత కార్మికులు యెల్లపుడూ, మిల్లుబట్టతో పోటీచేయవలసి యున్నదిగాన, యీ కార్మికులుకూడా మిలు తయారీ పద్ధతులనే తప్పక అనుసరించవలెను. గృహపరిశ్రమ అనగా పురాతన పద్ధతులనే అవలంబించవలెనని యెక్కడనును లేదు. పరిశ్రమకు అవసరమగు ప్రతి చిన్నపనియు యంత్రముల సహాయముచే జరుపుటకు వీలున్నపుడు ఆట్టి యంత్రములు లభించునపుడు, వాటిని తప్పక వాడవలెను. మిల్లులలో నూలులోదుట, పడుగులు విడగుట సరిచేయుట యీపనులు యంత్రములసహాయముచే జరుగునుగాన కూలి చాలా తక్కువగును. చేనేత కార్మికుడు 10 పౌనులు 20నంబరు నూలును సరిచేయుటకు రెండున్నర రూపాయిలకు తక్కువ కాదు సరికదా, కొంతకాలమునుగూడ వ్యయపరచవలసియున్నది. మిల్లులో యీపనిపౌనుల నూలు సరిచేయుటకు చాలతక్కువగును. చేనేత కార్మికుడు ప్రస్తుతము తనకు కావలసిన పడుగులు తానే సరిచేయవలెను. కాబట్టి కూలి యెక్కువగుచున్నది. బట్టలను నేయుటకు ఉపయోగించవలసిన కాలము సరిచేయుటకై వుపయోగించుచున్నాడు. చేనేత పరిశ్రమ ఆర్థికస్థితి బాగుపడవలెనన్న అతనికి తయారైన పడుగులను సరళంగా చేయుటకు ఒకసంస్థను నెలకొల్పవలెను. నూలుకొనుటకు బదులు అతడు గంజిపెట్టిన పొడుగైన పడుగులు వాడవలెను. ఈసంస్థ తమ పడుగుల తయారీ కేంద్రం అని చెప్పవచ్చు. ఒకసంస్థ రమారమి 1500 ల మరమగ్గములకు పడుగులు సరిచేసి నోర్లపైన చుట్టి సప్లయి చేయగలదు.

(6-వ పేజీ చూడుడు)

దక్షిణాఫ్రికాలో మలాన్ దుష్టశాసనాలను ప్రతిఘటించుతూ సత్యాగ్రహం నిరంతరాయంగా సాగిపోతోంది. డర్బన్‌లో అరెస్టయిన మొదటిదళం వాలంటీర్లు విడుదలై బయటికివచ్చి ఆఫ్రికా ప్రతిజ్ఞాభివందనం చేస్తున్నారు.

యీ ముసలివానిని గౌరవముగా చూచుటకు కారణమేమి?

ఎందుకంటే, ఇతను జయభారత్ పాలిసీ తీసుకొన్నాడు! వృద్ధాప్యములో భద్రతకు సుఖమునకు జయభారత్ పాలిసి తప్పకుండా తీసుకోండి

ది జయభారత్ ఇన్సూరెన్స్ కం లిమిటెడ్

అపోలో వీధి, ఫోర్టు, బొంబాయి

జీవితము : అగ్ని : నావికభీమా : ప్రమాదము

మద్రాసు బ్రాంచి : 310/11, లింగిచెట్టి వీధి.

కొచ్చిన్, తిరువాన్కూరు, మలబార్‌కు చీఫ్ ఏజెంట్లు (రైఫీ):

పి. అబ్రహామ్ & కంపెనీ, బాయిస్ హాల్, బ్రాడ్వే, ఎర్నాకులం.

ప్రసిద్ధ గాయనీమణులు:

హీరాబాయ్ బరోడ్కర్

శ్రీ యం. ఆర్. శాస్త్రి



మాధురీ ప్రసాదం పురుషులనామ్ము. ఇది వారి గాత్ర సాధన (Voice culture) యొక్క ప్రేరకశక్తి. ఈవిధంగా స్వరవిలాసంయొక్క కోమల శాస్త్రాన్ని రగిల్చి, శాస్త్రజ్ఞుడు చేగానమాధురిని విధ్వంసం చేయడం విదుషీమణులకు యుక్తమా? ఈవిషయాన్నే హీరాబాయి మనసులో పెట్టుకొని, స్వరమాధుర్యాన్ని లక్షించి, పండిత్ వాహిద్ ఖాన్ యొద్ద ఈపె సంగీతం అభ్యసించింది. తన కూతురుయొక్క అమేయగాత్రమాధుర్యాన్ని గ్రహించి, ఈపె తల్లి తారాబాయి ఈమెను వాహిద్ ఖాన్‌కు అప్పగించింది. వాహిద్ ఖాన్ ఈమె గాత్రాన్ని విని ముగ్ధుడై సరళి పద్ధతిలో గానశిక్షణ యిచ్చాడు-స్వరమాధుర్యముపైనే రసికుల ఆనందం ఆధారపడివుందన్న సత్యాన్ని గ్రహించి ఆత్మవిద్యాపంతో ఈపె శ్రోతలకు తన గానాన్ని వినిపించింది. అందుచేత ఈమె సఫలురాలైంది. హిందూస్థానీలో హీరా అనగా వజ్రం అని అర్థం. సంగీతవిద్యకు వజ్రంవంటి భూషణాలంకారముగా ఈపె రాణించింది గనుక హీరాబాయి అన్న పేరు ఈపెకు సార్థకమే.

జనవం 29-5-1909 సం॥రంలో భారత విఖ్యాత గాయకుడైన కీ॥శే॥ అబ్దుల్ కరీంఖాన్ తారామా నేగార్లకు పుత్రికగా జన్మించి కృతార్థురాలైంది. ఈపెకు సుశీలబాబు అను సోదరుడు, సరస్వతి, కమల అను ఇద్దరు సోదరీమణులు గలరు. రూపలావణ్యాలలోను, హావభావాదులలోను, గాత్రమాధురిలోను ఈపె తండ్రిని సుమూర్తులా పోలుతుంది.

1922 సం॥రంలో ఈపెను గంధర్వ విద్యాలయ స్థాపనాచార్య విష్ణు దిగంబర్జీ-బొంబాయిలో అఖిలభారత గాన పరిషత్తులో స్థానమిచ్చి పాడించారు. ప్రేక్షకులెల్లరూ కూడా కరతాళధ్వనిచేసి ఈపె ఖ్యాతిని మోగ. యం. వి. గ్రామోఫోను కంపెనీవారు ఆకర్షించి, కొన్ని కీర్తనలను రికార్డుచేశారు.

1923 సం॥రంలో బిహార్ పర్యటనం చేసి అక్కడి ప్రజల మన్ననలకు పాత్రురాలైంది.

1926 సం॥రం పూనాలో జరిగిన మహారాష్ట్ర నాట్య కళాపరిషత్తులో శ్రీ కోలంజిరావుజీ బేంబే రంగస్థలిపైని స్త్రీపాత్రలను స్త్రీలే ధరించడం అవశ్యకమని, అపరిహార్యమని ఘోషించాడు. యితని ప్రతిపాదన యొక్క ప్రత్యక్ష స్వయాపాన్ని చూడడానికి తడుబ్బిపోరుచుండేవాడు. ప్రఖ్యాత నటుడు గణపత్రావుబోడస్ - హీరాబాయి యొక్క సహకారంచే ఒక నాటక సంఘాన్ని స్థాపించాడు. మొదట ఈపె గానం నాట్యరంగంపైని రాణిస్తుందా లేదా యన్న శంకయు యుత్పన్నమైంది గాని, ఈపె నెరపు మూడు గీతాలు పాడడంతోటే సంశయ నివృత్తి అయింది. దీనికితోడు బాల గంధర్వవలె అభినయ చాకచక్యాన్ని జూపితే గంధర్వ నాట్యమండలికే మాత్రం తీసిపోదన్న ధైర్యము కలిగింది.

1928 సంవత్సరమువరకు అక్కడక్కడ గానసభలు చేస్తూవుండేది. పిమ్మట నూతనసంగీత విద్యాలయ శాఖగా-ఒక నాట్యమండలిని స్థాపించాడు. నటులు విషయ లంపటులన్న ప్రతీతిలోకంలో వుంది. అందుచేత నే గౌరవ కుటుంబంలోని పిల్లలెవ్వరూ ఈ వృత్తిని స్వీకరించరు. నటులు దురభ్యాసాలచేతను, దుస్సాంగత్యం చేతను-తమ అమూల్యమైన జీవితాన్ని ఆత్మగౌరవాన్ని పాడుచేసుకొని భ్రష్టులవడం అందరికీ విదితమే.

ఇక నటియనగా, కులట, పణ్యస్త్రీ యను నీచసంబోధనలు ఆరోజులలో యెక్కువ. అందుచే కులీన స్త్రీలెవ్వరూ యీ వృత్తిని స్వీకరించరు. ఈ విషయాలను బట్టి హీరాబాయి నటీవృత్తిని స్వీకరించడానికి సంశయించింది. కాని దీర్ఘాలోచనను జేసి చివర కేలాగో ఈ వృత్తిని స్వీకరించింది. తన కంపెనీ కేవలం కుటుంబసంస్థయగుటచే దురాగ్రహచారులకు తావీయలేదు. అందులో తన సోదరుడు, సోదరీమణులు, సుగుణమామను ఆచార్య గంభీరావుకుంద గోర్కర్ (కవయిగంధర్వ) ముఖ్య పాత్రలు తీసుకొన్నారు. ఈ సం. సంస్థ యక్షగానాలు, సుభద్ర, సాక్షీమీరా మున్నగు నాటకాలలో ముఖ్య పాత్రలను భరించి గట్టిగా, గాయకగా కీర్తి ప్రతిష్ఠల నార్జించింది. ఈ సంస్థ 1929 లగాయతు 1933 సం॥రం వరకు కొనసా

(క్రింద పేజీ చూడుడు)

కథానిక

బుద్ధివంతుడు

శ్రీ వేముల వెంకట అప్పారావు

"మనిషై పుట్టాక బుద్ధీ జ్ఞానమూ అంటూ వుండాలి!" శాస్త్రిగారు ఉపోద్ఘాతప్రాయికంగా ఒక కథకు విపరీ, ఉపన్యాసానికి ఉపక్రమించారు.

విశ్వం గోడప్రక్కన ముఖం తిప్పుకుని పడుకున్నాడు.

"నీతో నే మాట్లాడేది? బెల్లం కొట్టిన రాయిలా అట్లా వూరుకుంటావేం?"

ఉహూఁ! సమాధానం రాలేదు. శాస్త్రిగారికి అరికాలిమంట నెత్తికెక్కింది. అమాంతంగా తన కోడుకును నమలిమింగా లన్నంత కోపం వచ్చింది.

"ఒరేయ్! నా దగ్గర ఈ వేషాలు కాటి పెట్టు! పరీక్షలో గుండుసున్న చుట్టేంది చాలక నా వేషాలుకూడా నా నీ పాడు మొహానికి?" అన్నారు శాస్త్రిగారు.

విశ్వం అటునుండి యిటుతిరిగి, లేచి కూర్చుంటూ "ఐతే, మీరనేదేమిటి?" అన్నాడు.

"అవడం గినడం జాంతానై! అసలు నువ్వు పట్నంలో ఓ నాడవన్నా పుస్తకం పట్టిన పాపాన పోయావుట్రా! అస్తమానం స్నేహితుల్తో కలిసి షికార్లు కొడుతూ, సినిమాలకు వెళుతూ-ఆఖరుకు వన్నె పాడు చేసి, నువ్వూ పాడై పోయావు!" అన్నారు శాస్త్రిగారు.

"అట్లా అని ఎవరన్నారూ?" అని ప్రశ్నించాడు విశ్వం.

"ఒకరనే దేవిటోయ్! ముంజేతి కంకణానికి అద్దం కూడా కానాలేమిటి? అట్లా వెధవ్వేషాలెయ్యక పోతే పరీక్ష యెందుకు తప్పుతుంది?" అని దీర్ఘం తీశారు తండ్రిగారు.

"అందరూ పరీక్షలో ప్యాసవుతే యిక పరీక్ష అనే దెందుకూ?" అన్నాడు విశ్వం.

"అందుకని నువ్వు వయతలచి ఫెయిలయి వూరుకున్నావన్నమాట! చదవవేస్తే ఉన్నమతి ఊడుతుందిట! అట్లా వుంది నీ ధోరణి" అన్నారు శాస్త్రిగారు.

"అసలు ఈవిద్యావిధానం బాగుండలేదు. మనిషి తెలివి తేటలను పరీక్షించడానికి ఇప్పటి పరీక్షల తంతు రద్దుచేసి మరేదైనా అమలు జరిపితే బాగుండేది ఇప్పటి పరీక్షల్లో 'భట్టీ' పట్టిన వాళ్లే ప్యాసవుతున్నారు. 'జెమ్స్' లాంటి వాళ్లెందరో ఫెయిల్ అయి వూరుకుంటున్నారు" అని విద్యావిధానం మీదికే ఓ విసురు విసిరాడు-శాస్త్రిగారి సుపుత్రుడు!

"నువ్వూ 'భట్టీ' పట్టకపోయావూ? ఎచ్చే! అసలు నీకు తీరిక చిక్కితే కదూ సినిమాలూ, స్నేహితులూ... ఛీ! ఛీ! ఎంత అప్రతిష్ఠ! ఘనా విశ్వేశ్వరశాస్త్రిగారి కొడుకు ముష్టి 'ఇంటర్ మీడియట్' పరీక్ష అయినా ప్యాసుకాలేకపోయాడని ఎందరుకోళ్లు నొక్కుకుంటున్నారో! ఛీ! నా కడుపున పుడతావుట్రా కదరా! ముష్టి వీసుగా!" అని ముంగళ్లు పట్టకొలు ప్రారంభించారు శాస్త్రిగారు.

"అయితే మీరనేదేమిటి?"

ఇంకా అనడానికి ఏ మురదీ? ఇంతటితో ఈ చదువు ఆపి అక్కయ పాత్ర పట్టుకో! నీ ముఖానికి ఉద్యోగాలు చేసే రాతివుంటే కదూ? చూడరా! ఆ కృష్ణమూర్తిగారి అబ్బాయిలు! పిల్లలంటే వాళ్ళూ పిల్లలు! రత్నాల వంటి వాళ్లు! ఎంత వినయం! ఎంత అణకువ! ఎంత తెలివి తేటలు! వాళ్ళల్లో ఏ ఒక్క కుర్రాడన్నా ఏ పరీక్షలోనన్నా తప్పారుట్రా! ఎచ్చే! అంత అదృష్టం నీ కొడుకు పడుతుందీ! సీతారామాభ్యన్నము' అంటూ అక్కయ పాత్ర పట్టుక తిరిగే యోగం వున్నప్పుడు సద్బుద్ధులు ఎందుకు పుడతాయో!" అని చెళుకులు విసిరారు శాస్త్రిగారు.

"బ్రైట్ అండ్ బ్రైట్ అన్నారు ఇంగ్లీషువాళ్లు! ఒక సంవత్సరం తప్పినవాడు ఎల్లప్పుడూ తప్పాలని నిర్బంధం తమా?"

"సురే! ఇక్కడ నీ తాతలు గడించిన సామ్రాజ్యమేమీ యాటగట్టల్లేదు. ఇంత మంది నోళ్ళల్లోనూ మట్టికొట్టి, విన్నీ చదువులో పెట్టినందుకు నాకు మంచి ప్రాయశ్చిత్తం చేశావులే! ఇంత చేసింది చాలక-మరో ఏడు నెలిగిస్తాట్ట దొరగారు!" అని ఆడులూ ధూములూ చూపారు శాస్త్రిగారు.

శాస్త్రిగారి భార్య వట్టి అమాయకురాలు. తనిడ తన కొడుకును సమర్థిస్తూ "పోనిస్తురూ! ఇదివరకెప్పుడన్నా తప్పాడా. ఏదిసీ? తప్పయిపోయిందని వాడూ ఒప్పుకుంటున్నాడుగా! ఇంత కాలమూ చదివించగా లేనిది—ఈ బక్క ఏడే మానుకుంటా మేవిటి?"అంది.

శాస్త్రిగారికోపం డైరెక్టుగా మార్చుకుంది. అంటే, కొడుకుమీదికుండే భార్యపై పుట్టు మల్లిందన్నమాట!

"ఒసేవ్! నువ్వేమీ మాట్లాడకు!

(6 వ పేజీ చూడుడు)



777 సబ్బులు

మీరు ఉదుకునప్పుడు

సమర్థత

ప్రయాస హీనత

మితవ్యయం కలిగించును

మీబట్టలు బహుకాలం మన్నికగలవిగా జేయును.

777 బారుల మిక్కిలి మేలైన సబ్బులు

వ్రాసికో ఆయిల్ మిల్స్ లిమిటెడ్, బొంబాయి.

S.O.M. 174

వేలము ప్రకటన

ఏకాంబరకుప్పం పాన్ బోర్డు S. M. A. సోమసుందరం మొదలియారువద్ద జూలై 51 మొదలు జనవరి 1952 వరకు ఏలం కేట్లుగులో కనిన ప్రకారము కుదువ పెటియుండు నగలను 7-11-1952 తేది శుక్రవారం 10 గంటలకు ఏకాంబరకుప్పం పెద్దవీధి 1/91, A. G. పొన్నప్ప మొదలియారు యింటిలో బహిరంగముగా ఏలము వేయబడును A G. పొన్నప్పమొదలియార్ అప్రూడు ఆక్షనర్, ఏకాంబరకుప్పం.

పెండరు నోటీసు

ఈ దిగువ కనుపరచిన వివరములకు పెండర్లు 10-11-1952 తేది లోపల చేరునట్లు పంపుకొనవలెను. వాయిదా మీరి వచ్చిన పెండర్లు ఆమోదింపబడవు. వివరముల యెడుట కనుపరచిన డిపాజిట్లు ముందుగా నెల్లించి పెండరుతో రసీదు పంపుకొనవలెను. డిపాజిట్టు లేనిదే వచ్చిన పెండర్లు ఆమోదింపబడవు. ఇతర భోగట్టాలకు యీ పంచాయితి బోర్డు ఆఫీసుకు వ్రాసి తెలుసుకొనవచ్చును.

(1) 200 క్యాండిల్ పవర్ గల పెట్రోమాక్సు లైట్లు 4 నాలుగు క్రొత్తవి. జర్మనీ లేక అమెరికా లేక యింగ్లండు మేకు గలవి మాత్రము.
కట్టవలసిన డిపాజిట్టు రు. 50-0-0

(2) 200 C. P. గల పెట్రోమాక్సు లైట్లు 4 నాలుగు 2nd హ్యాండు జర్మని లేక అమెరికా లేక ఇంగ్లండు మేకుగలవి మాత్రము. కట్టవలసిన డిపాజిట్టు రు. 50-0-0

(3) రిపేర్సు ఫోర్డురోడ్డు యాడికి యెత్తిపేటు రు. 700/-లు.
కట్టవలసిన డిపాజిట్టు రు. 35-0-0

(4) డజను బిన్సు 3' × 3' × 0-2" సైజు (3'-0 వ్యాసము 2" అంమందును 8 అడుగుల ఎత్తు గల R. C. C. చత్తతొట్లు.
కట్టవలసిన డిపాజిట్టు రు. 20-0-0

జే. నరసింహారావు,
ఎగ్జిక్యూటివు ఆఫీసరు,
పంచాయితీ బోర్డు, యాడకి.

నోటీసు

మున్సిఫ్ కోర్టు తాలూకా పాల్వంచ, జిల్లా వరంగల్. బయుజూన్ - బి మొహమ్మద్ హమీదొద్దీన్ ఖాన్, మున్సిఫ్ పాల్వంచ.

కేసు నెంబరు 21/2/52, 53.

వాది:- మెట్టపల్లి నాగరత్నం.
ప్రతివాది:- మెట్టపల్లి మహాలక్ష్మమ్మ.
దావా:- హక్కు భుక్తము.

బనాం:- మెట్టపల్లి మహాలక్ష్మమ్మ, వయస్సు 30 సం., వృత్తి-వంట పని, నివాసము - లింగంపేడెం, ప్రస్తుతనివాసము-చిటియాల, వల్లా గుంటూరు. వాదియగు మెట్టపల్లి నాగరత్నం తరపున యీ కోర్టులో నీవా దాఖలు చేయబడినది. నీవు ప్రతివాదివగు నీ పేర అనేక అన్యాయములు సమనులు జారీ చేయకపోవలెనని నీవు ఎక్కడవుండే జాడ తెలియనందున అఫలుపర్చి ఉద్దేశ్యము కు లేక ఈ విషయంగా తప్పించుకతిరుగుచున్నావని వాది అనుచున్నాడు కాబట్టి నీవు స్వయముగా గాని, ప్లీడరు ద్వారా గాని యీ కోర్టులో 1-11-52 తేదీ ఉదయం 10 గంటలకు వాయిదా అన్నది గాన హాజరు కావలవు. లేని పక్షమున నీ పరోక్షమున కారవాయి తీరుపబడును. ఆ తరువాత నీవు యేవిధమైన అభ్యంతరము పెట్టినను విశ్వసింపడము. ఈ రోజు మా కోర్టు ముద్రతో సంకతముతో జారీ చేయనైనది.

(సం) ఎమ్. ఎ. హమీద్,
శిరస్తేదారు,
మున్సిఫ్ కోర్టు, పాల్వంచ.

రక్త విరేచనములకు

అత్యుత్తమమైన ఔషధము
కుర్చి (Kurchi)లోని ఉత్తమమైన పదార్థముల నుండి శాస్త్రీయంగా తయారైనది.



అనాబిన్

కుర్చి బిస్‌ముత్ అయొడైడ్ మాత్రలు రక్తము, జిగురుతో విరేచనాలయ్యే ఉష్ణోదు త్వరగా నివారించును. ఎక్కువ శాతంగా నులితతో కూడిన రక్త విరేచనాలకు ప్రత్యేక ఔషధము. డాక్టర్లచే సిఫార్సు చేయబడినది.

బెంగాల్ కెమికల్
కలకత్తా : బొంబాయి : కాన్పూరు:

ఎజెంట్లు :
యస్. దేశాయ్ గొందరు & కంపెనీ,
41, బందరు వీధి, మద్రాసు.

హీరాబాయ్ బరోడ్కర్

(5 వ పేజీ తరువాయి)

గింది. అప్పుడు కొత్తగా టాకీలు రావడంచేత నాటకాల కవకాశం గణించాలా సన్నం ప్రాప్తించింది. నిమ్నట యీమె నలవ చిత్రరంగంపైని పదిక్రమంగా జేసింది. ప్రథమ టాకీ అయిన 'సువర్ణ మందిర్' లో హీరాబాయి, పద్మాసాలిగ్రాం, జోత్స్నాభోస్లే, మాస్టర్ దినకర్ కొమన్న బోజన్ మొదలైన ప్రఖ్యాత నటనటీవర్గాన్ని సమావేశపరిచారు. అయితే వీరిలో ప్రఖ్యాత నటుడైన బోజన్‌కే పేరురాలేదు. నేని మానటులకు గావలసినగాత్ర సౌష్ఠవం, ముఖవర్చస్సు, గానమాధురి, విశాలనేత్రాలువున్నా. కృష్ణ చంద్రదేవంటి ఆంధ్రగాయకునకువచ్చిన కీర్తికూడా సంపాదించలేకపోయింది. దీనికి కారకులు డయిరక్టర్లే. వారి ఆధీనంలో వుండినప్పటికీలలో మెలగవలసి వచ్చుటచే చాలామంది నటులు, గాయకులు రాణించలేదు. తన విద్యుక్త ధర్మాన్ని తాను నెరవేరిచిందన్న మనస్సుతాధానం (Consolatios) చే - పేరు రాకపోయినా చింతించలేదు.

నాటకవృత్తి లాభమా, పాటకచేరి లాభమా అని ఎవరైనా ప్రశ్నిస్తే, జనరంజకమైన నాటక ప్రయోగంచే ఎంత ఆదాయం వస్తుందో - దానికన్న రెండు రెట్లు ఆదాయం కచేరిచేసి తాను సంపాదింపగలనని రుజువు చేసింది. దానిలో రహస్యం ఏమనగా లక్షణయుక్త శాస్త్రోక్త సంగీత ప్రదర్శనం ఈనాడు ప్రజల నాకర్షించదని విపులంగా కాశ్రేయం లభించడానికి, మధుర స్వరలహరీ గాన మొక్కటే సాధనమని వ్యక్త పరిచింది.

బొంబయి రాష్ట్రంలో ప్రఖ్యాత గాయనీమణులైన శ్రీ కేసరిబాయి, గంధారి హంగర్, లక్ష్మీబాయి, సుందరీబాయి, మోగూబాయి, తారాబాయిలతో సమానమైన గౌరవ స్థానాన్ని ఆక్రమించింది.

ఈమె గానశాస్త్రం - కళ - యీ రెంటిలోను సమాన ప్రతిభ నార్జించింది. భ్యాలు, భజన, గీత, టుంరీలను సమర్థతతో పాడుతుంది. భజనలను పాడి జనులను భక్తిపరవశులను జేస్తుంది. ఈ విషయంలో గోహర్జాన్, సుందరీబాయిలను మరపిస్తుంది. ఈ పెసైపైగల కళాతత్వరత శాంత కరుణా రసాలలో నిండివుంది. సుందరీబాయి టుంరీలలో శబ్ద స్పష్టత, అర్థవిన్యాసం, భావ ప్రకటన, ఏగాన ప్రదర్శిస్తుంటో అలాగే హీరాబాయి భజనలలో భావ వికాసం వెదజల్లుతుంది. భ్యాలు (పల్లవి)లను కూడా చతురతతో పాడగలదు. ఈమె గానంలో - మీండు బజారు (Glide) గమకం, తాన్ తేజము-మార్దవం వున్నాయి.

వసంతఋతువులోని శాంతియుత శీతల చంద్రికవలె ఈమె మధుర స్వర రాజిల్లుతుంది. రామె అలసిపోయిన జీవులకు గానామృత పానమొసగి విశ్రాంతి యిస్తుంది. ఈమె భజనలు శాంతిపరిణామ కారకాలు. విల్బిలిభ్యాలును పాడి శ్రోతలకు గగుర్పాటు గల్గజేస్తుంది. ఆలాపన చేసి రసికులను రసనిమగ్నులను జేస్తుంది. తంబురాప్రతి ఈమె సాత్రంతో ఐక్యమై పోతుంది. సహజగానంతో గమకయుక్తతానం, మూర్కీలు బల్కించి, ప్రారంభంలో నేకచేరీ రక్తికట్టిస్తుంది. పాటయొక్క నిర్మాణం (Structure=బందిష్) లో పల్లవిని పాడినవెంటనే రాగాన్ని గుర్తింపజేయడం ఈమె కటాక్షమే. దాసబోధలోని భజనలు పాడి భక్తిసాగరంలో శ్రోతలను ముంచేస్తుంది. ప్రతికీర్తన రసవంతమై యింపుగొల్పడం చేత- రంజకంగావుండి స్ఫూర్తిదాయకమవుతవి. కొందరికి చేరీ పూర్తిగావినడానికి ఆసక్తిగల్గదు. కాని ఈమె కచేరీ సమ్మోహనాస్త్రం లాగ ప్రజలను మైకంలో బడజేస్తుంది. పూర్వగాయకుల శాస్త్ర క్రమపద్ధతిని బాగా అవలంబించింది. పాడినకొద్దీ ఈ పెగాత్రం హాయిగానుండి యింపుగొల్పుతుంది. ఈమెగాత్రం కచేరీసంగీతాని కెంతో యుపయోగమా నాటకానికి కూడా అంత వుపయోగమే. నాటకానికి మధురమార్దవ గాత్రం అవశ్యకం— శ్రేష్ఠం. కచేరీలు గాని రంగస్థలంపైనిగాని శ్రోతలను రసమాధురిలోనింపి తన్మయులను జేస్తుంది. ఈ పెముక్తకంఠంనుండి వచ్చే ప్రతి కరుణాపూరితస్వరం మనస్సును ద్రవీభూతం జేస్తుంది. "సర్వే సుఖినోభవంతు" అను గౌహరణగాయన సిద్ధాంతాన్ని బట్టి తండ్రియొక్క గుణాలనే ఈ పెకూడా బొందినది. ఈ పెసుకుమారిగాత్రంలో ఆర్ద్ర సారంగ వాద్యాలనాదం లీనమైపోవడం చేత రసనిష్పత్తి అవుతుంది. కేశవరావు భోస్‌లె, బాలగంధర్వగారి నాటకపు మట్లు "పాండునృపతి, పుష్పపరాగ, సత్యవచోవచనాలా" అనువాని, బాడివారి స్తుతిని పైతము బడిసేంది. కాని వీరి పాటలను గుడ్డిగా అనుకరించకనానికి కొత్త సంగతులను జేర్చి రక్తిగా పాడే (Ctearure Jacuty)రచనాశక్తి ఈ పెకు మాత్రమే అలవడింది. పాడిన కొద్దీ ఈ పెగాత్రం విప్పారియింపుగొల్పుతుంది. కుటుంబ యిబ్బందుల ఒత్తిడిచే ఈమె నూతన సంగీత విద్యాలయాన్ని స్థాపించి, పాటకచేరీలు చేయడం ప్రారంభించింది. కుటుంబ పోషణకళాభివృద్ధి రెండూ అవసరమే గనుక ఈమె యీ పంథాలోక్కింది. కొత్తరాగాలను, కీర్తనలను సేర్చడం అంటే యీపెకు చాలా సరదా. గాన విద్య ఆహారమైంది. దారికి తెలివి, (ఉత్సాహం) చురుకుదనం, వినికిడి-సాధన అనుసాధన చతుష్టయం అవసరం, ఈగుణజాలీ పెకుండడం చేత సంగీత కళను సాధించింది. ఈపెకు, ఠుమ్రీ, శంకరా, ఛూప్, సబదాన్, బిహాగ్, మాండ్ రాగాలు చాలా ప్రియం. బొంబయిలో మహమ్మద్ ఖాయి అను నేటు తన యింట్లో గోహర్జాన్ కచేరీలు పెటించి ఈమెనాహ్వానించినాడు. టుంరీలను కూడా నేర్పించాడు.

మధుర స్వరవిలాసమైన నిత్యజీవనం. ఇదియే ఈపె మహత్త్వకొంతి-సర్వస్వయము. నిష్కాపట్యం, నిర్లోభం నిరభిమానం అను సద్గుణత్రయ మీమెకు సహజాలంకారాలు. ఈమెగానం ఎంతో సాఫీగానుంటుందో ప్రవర్తన కూడా అంతే. గొప్ప గాయకులనీమె గౌరవిస్తుంది. స్త్రీ సమాజంలో, నిష్కళంక చరిత్ర, సుగుణశీల, ఉత్కృష్టగాయిక ఎవరంటే ఈమెను చెప్పి తీరవాతి వారిని చెప్పాలి. ఈమె గానం ఆబాలగోపాలం విని సంతోషపడతారు. ప్రథమంలో స్త్రీలు గానసభలకు పోవడం ఆచారంలేదు. నాటకాల మూలకంగానే స్త్రీలు సంగీతం వినడాని కలవాటు పడ్డారు. నాటకాలలో మంచి గానం అంతః పురాలలోకి పరుగెత్తింది. గంధర్వగానాభినయాదులు తొలుత స్త్రీల నాకర్షించినవి. గంధర్వ గాన ప్రారంభికుడు హీరాబాయి పాడకురాలు అని చెప్పాలి. ఆమె స్త్రీ పురుష సమాజాలలో సంపాదించినంతి పలుకు బడి మరియే ఇతర స్త్రీకి రాలేదు. బొంబయిలో పంచమజార్జి యొక్క రజతోత్సవ సందర్భంలో బాలగంధర్వ-హీరాబాయిల గానసభ ఏర్పాటుజేశారు. గంధర్వనాటకాల చూడడానికి ప్రజఎంతో ఆతురత పడతారో, హీరాబాయిపాట వినడానికి కూడ ఆలాగే. మహారాష్ట్ర రసిక మండలిలో వీరిద్దరికే ప్రముఖ స్థానంవుంది. మొన్న మొన్నటి దాక, ఇందూర్, గ్వాలియర్, బరోడా మహారాజులు 15వేల రూపాయలు వార్షిక మిస్తూవుండేవారు.

ఏ విద్యలోనైనా ప్రవీణత సంపాదించాలంటే గ్రాహకశక్తి (Grasping Power) చాలా అవసరం. ఎలాటికష్ట పుకీర్తనపైనా సరే, వకటి రెండు సార్లు విని అనుకరించగల శక్తి ఈమెకు గలదు. దానికి కారణభూతులు ఈపె గురువు వాహిద్ ఖాన్. అందుచే అలివైనిమిక్కుటమగు గౌరవం-అభిమానం వుంది. ఎప్పుడైనా గురు స్థానీ వస్తే జోటజోటుమని కన్నీళ్ళు గార్చుతుంది. ఈ పెకు నాల్గు సంవత్సరాలలో వచ్చే విద్యను ఒక సంవత్సరంలో ఇతరులు పూర్తి జేశారు. గాయకులలో ఇట్టి మేధాశక్తులు అరుదు. నాటక ముండినా గృహము తిడి వున్నా. నిల్వసంగీతసాధనమాత్రం మానదు. ఏకళనైనా మాస్టగతము చేసుకోడానికి పరిశ్రమ అవసరం. అందులోను గానకళకు పరమఆవశ్యకం. ఈపరిశ్రమనే 'బుద్ధికి తిగ్గ పరిశ్రమ' అంటారు. ఈపెకు సమానమైన ఉజ్జీగాయిక - కేసరిబాయి కెల్కర్ - అను అల్లాదియాఖాన్ శిష్యురాలు.

గాన సభను రక్తి కట్టించడానికి ఎంత కష్టమైనా సహిస్తుంది. ఈమె సంగీతాన్ని విని శ్రోతలెలా ఆనందిస్తారో ఈమె కూడా అలా ఆనందవారధిలో దొప్పదోగుతుంది. విహిక కష్టాలు-ఆర్థికపరిస్థితులు, కీర్తిఅపకీర్తులు, ఈమెను కలవరపర్చవు. ఈమె బెంగుళూర్, బొంబాయి, పూనా, కొల్లాపూర్, నాగపూర్, పట్టణాలలో కచేరీలు చేసింది. కలకత్తా, అలహాబాద్ పట్టణాలలో సంగీత పరిషత్తులలో పాల్గొని అనేక పారితోషికాలు బొందింది.

1934-36 సం॥ రంలో ఓడియన్ గ్రామోఫోను కంపెనీవారి కనేక రికార్డులిచ్చింది. నేడు భారతరేడియో కేంద్రం-బొంబాయి, ఢిల్లీ పట్టణాలలో ఈపె Concert Programme రికార్డుజేస్తారు. ఈపె ఆస్థాన కాకుప్రత్యేక ఆహ్వానము పైని పోయి వున్నది.

ఈమె సంగీత గురువులు వాహిద్ ఖాన్, వర్షూబువా, గోవిందరావు లేంపే, సమయ గంధర్వ, సురళిబాబులు. గురుజననుపైని కాపె కమితభక్తివుంది. పెంబె, సవాయి గంధర్వులు మీరాబాయి నాటకపు మట్ల నిచ్చారు. బెల్గావులో వర్షూబువద్ద కొన్ని కీర్తనలను నేర్చింది. నిర్దుష్టమైన స్వరజ్ఞానం వుండడంచేత విన్న కీర్తనల కప్పటికికపుడు స్వరం వ్రాయగలశక్తి సంపాదించింది. గొప్ప గాయకులను ఆహ్వానించి వారివద్ద కొత్తవిశేషాలు గ్రహించి వారిని గౌరవిస్తూ వుంటుంది.

చేనేత పరిశ్రమ బ్రతికివుండాలంటే

(5 వ పేజీ తరువాయి)

ప్రతిజిల్లాలోను అయిదుమైళ్ళ చుట్టు ప్రదేశములో 1500 లు గల కేంద్రములు ఎన్నో గలవు. ప్రతియొక సెంటరులోను ఒక ఫ్యాక్టరీ స్థాపించిన చేతగాండ్రు సరిచేసిన పడుగులు తీసికొని వాడవచ్చును. ఒక ఫ్యాక్టరీకి కావలసిన యంత్రములు.

(1) నూలుతోడు మిషను. "బాబిన్ వైండింగు మెషీను".

(2) వార్పింగు మిల్లు, పడుగు తయారుచేయు యంత్రము.

(3) స్లేషరు పైజింగు మెషీను. పడుగు సరిచేయు మెషీను.

(4) క్యాలెండరింగుయూనిట్ బట్టను ఇస్త్రీచేయు పరికరములు.

(5) బేలింగుమెషీను, చేళ్ళుకట్టు మెషీను.

(6) పైయంత్రములను నడుపుటకు యింజను, బాయిలర్ పైనుదహరించిన యంత్రములన్నియు పనిచేయు మిల్లులలో దొరుకును. ఒక సంస్థకు రమారమి 12 లక్షలు రూపాయాలు పెట్టుబడియుండవలెను. తెగువాతి నూలు కొనుటకు సొమ్ము అవసరము. ఈపాక్టరీలను పరపతిసంఘముల పద్ధతిని స్థాపించవచ్చును. లాభసాటిగా పని చేయును. కావలసిన మేరుగానము నేతగాండ్రు దఫదఫాలుగా చెల్లించెదరు.

సెంట్రల్ వార్ప్ ఫ్యాక్టరీల వల్ల చేనేతపారిశ్రామికులకు విశేషమైన లాభములు కలుగును. పొడుగైన పడుగులు రోలర్లపై చుట్టబడి సప్లయిచేయవచ్చును. పరికూలి చాలతక్కువగును. పొడుగైన పడుగులు లభించుటవలన నేతగాండ్రు నెలలో ముప్పై రోజులు విరామములేకుండ నేయుచుబట్టను అధికముగా తయారుచేయగలరు. కుటుంబములో నేయుటకు సామర్థ్యము గల ప్రతివ్యక్తియు, మగ్గమును పెట్టి నేయవచ్చును. చిల్లర చిల్లర పనులలో ప్రస్తుతము వృథాయగుకాలము నేతకైనినియోగించవచ్చును. చిన్న చిన్న పడుగులను సరిచేయుటవలన కలసురద్దు వుండదు. విద్యుచ్ఛక్తి లభించు స్థలములలో 'పవర్ లూమ్స్' పెట్టి నేయవచ్చును.

ప్రస్తుతము చేనేత పారిశ్రామికులు అవలంబించు పద్ధతులతో ఒకమగ్గమునకు నెలకు 20 నెంబరు నూలుతో 150 గజముల బట్టకంటె యొక్కువతయారు చేయజాలరు. 1500 మగ్గములు పైన నెలకు 2,25,000 గజములబట్ట తయారగును. గజమునకు కనీసము నాల్గణాలు కూలి వంతున కార్మికులు నెలకురు. 56,256 రూపాయలు సంపాదించగలరు. సరి చేసిన పొడుగాటు పడుగుల వాడుటవల్ల కార్మికులు విరామము లేకుండ నెలలోరోజులు నేయుచు యీ 1500 మగ్గములపైన రోజుకు 12 గజముల చొప్పున 450000 గజముల బట్ట నేయుదురు. కొలము కలసివచ్చుటచే 1500 కుటుంబములలో కనీసము 500 కుటుంబములవారు కుటుంబమునకు ఒక మగ్గము ఎక్కువగా పెట్టిన 2000 మగ్గములపైన నెలకు 6,00,000 గజముల బట్ట సెంటరులో తయారగును. అయినను ప్రస్తుతము మనము దీనిని లెక్కించవగు. సరిచేసిన పడుగులు వాడుటవలన పుష్కలత్తి ఎక్కువఅయినదిగాని, గజమునకు రూ. 0-2-6 చొ॥ నెలకు రూ. 70,312-8-0 కార్మికులను సంపాదించగలరు. నెలకు 150 గజములు నేయునపుడు గజమునకు 0-4-0 చొ॥ కార్మికుని నెలసంపాదన రూ. 36/- నెలకు 300 గజములు నేయునపుడు గజమునకు 0-2-6 ప్రాప్తిని, కార్మికుడు రూ. 47/8 సంపాదించును. అనగా నెలకు రూ. 12/8 యెక్కువగా గజమునకు రూ. 0-1-6 తక్కువగా నేయుచో ఎక్కువ ఆదాయము సంపాదించుటకు అవకాశము కలిగినది. కుటుంబము యొక్క ఆదాయము సంవత్సరమునకు కనీసము రూ 150 అధికమైనది. చేనేత కార్మికులు ప్రస్తుతము నేతకు వాడుచున్న చిల్లర పరికరములను మాని మిల్లులలో వాడబడు నూతన పరికరములను వాడుటవలన అపారమగు రద్దు తిన్నుటయేకాక, కొలము కలసివచ్చుటచేత మగ్గములో రోజుకు 15 గజముల బట్టను తయారు చేయుటకు వీలగును. పైనుదహరించిన లెఖ్ఖలలో యీ యెక్కువ నేత గురించి బడలేదు. పదిహేను వందలు గల ఒక్క సెంటరుకే ఒక సంవత్సరమునకు రూ 2,25,000 రూపాయలు ఎక్కువ ఆదాయము కలిగినపుడు రాజధానిలోగల మిగతా కేంద్రముల ఆదాయము లక్షల తిరబడి వుండును. ఏయే విధమున యెంతో యెక్కువ ఆదాయము కలుగునో ఆ విషయములు ప్రతికాగ్యాసములో చర్చించుటకు స్థలము చిక్కదు. పైనుదహరించిన యెక్కువ ఆదాయము ఊహాగాన ఫలితముగాదని పాఠకులు గుర్తించవలెను. కేంద్ర ప్రభుత్వముగాని, మన ప్రభుత్వముగాని యొక 'పడుగుల తయారీఫ్యాక్టరీ' కి కావలసిన ధనము సరఫరా చేసిన కేంద్రమును స్థాపించి, పని మూలకముగా పైనుదహరించిన లాభములను చూపచ్చును. చేనేత పరిశ్రమను గూర్చి తెలిసిన ప్రతివ్యక్తియు పైవిషయములను గుర్తించ గలడు.

చేనేత పరిశ్రమ యొక్క ఆర్థిక స్థితి బాగుపడవలెనన్న పారిశ్రామికులు తయారైన పొడుగాటి పడుగులు వాడవలెను. అవి సరఫరా చేయుటకు నుదరాసు ప్రభుత్వముగాని కేంద్ర ప్రభుత్వముగాని యొక పడుగుల తయారీని అనువగు స్థలములో స్థాపించి దాని యొక్క ఫలితములను పరీక్షించవలెను. పరికరములు కొనుటకు నూలు కొనుటకు రమారమి 15 లక్షల ధనము నుంజూరి చేయవలెను. కార్మికుల యొక్క సంఖ్యనుబట్టి చూచినా పరిశ్రమ యొక్క ప్రాముఖ్యతను గమనించినా యీ మొత్తము యెక్కువకాదు. ఫలితము అపారము. సెంటరుకు సంబంధించిన 1500 మగ్గములపైన తయారైన బట్టను తిరుగా సెంటరికొని ఆబట్టను క్యాలెండరుచేసి మిల్లుబట్టవలెనే అమ్ము వచ్చును.

పరపతి సంఘముల పద్ధతి పైని యీ సెంటర్లను స్థాపించవచ్చును. కావలసిన మేరు ధనము నేతగాండ్రవలన కొంచెము కొంచెముగా క్రమేణా వసూలు చేయవచ్చును. యంత్రములు సహాయముచే అన్నిపనులు నిర్వర్తింపబడునుగాన గంజిపెట్టు క్వుణ్ణీ విశేషముగా తగ్గును. నిభరముగా పరిక్షాకూలి కంటె కొంచెము యెక్కువ. సరి తలంచెదను.

బుద్ధిపంతులు

(5 వ పేజి తరువాయి)

అసలు నువ్వే వణ్ణి కెడగొట్టావు. "కొడుకో! కొడుకో!" అని నెత్తిన కూర్చొని బెట్టుకుని, ఆఖరుకు వీణ్ణి వట్టి సోమరిగా తియారుచేసి వదిలావు. మీ రిద్దరూ ఏకమై నా కొంప కూల్చారు. ఏదో 'ఏకో నీతా రామాభ్యాన్నమ్' అంటూ పెళ్లిళ్లకూ, తద్దినాలకూ, శ్రాద్ధాలకూ వెళ్ళి కూడ పెట్టేంద కాస్తా వీడి ముఖాన పెట్టాను! వీడేకో ఉద్ధరిస్తాడనుకున్నా కాని - ఇదిగో! తెలుస్తోంది గా వీడి ఉద్ధరణ!" అని వీధిలోకి పోయారు శాస్త్రిగారు.

"ఒరెయ్! బాబూ! మీ నాన్నగారి సంగతి నీకు తెలీదు? నాకు తెలీదా? ఆయన మాటలు నువ్వేవీ లక్ష్యపెట్టకు! ఆయన అట్లా వాగుతూనే వుంటారు!" అంది విశ్వంతల్లి.

విశ్వం కొంచెం గట్టిగా గొంతుక చేసి "నేనీ యింట్లో వుండను! అన్నాడు

వరలక్ష్మమ్మగారు—అంటే విశ్వం తల్లి-గజగజ వణకిపోయింది. "ఒరెయ్! అంతపని చెయ్యకు! మా బాబువుకదూ! మీ నాన్నగారికి నేను నచ్చచెప్పకుంటాకదూ! నాయనా! మీ నాన్నగారికి ప్రథమ కోపమే కాని, నువ్వు పట్నంలో ఉన్నంతకాలమూ వారి ధ్యానమంతా నీమీదనే వుండేది. ఆ పట్నంలో నీకు సరుపాయం సరిగ్గా జరుగుతోందో, లేదో అనీ—పాపం, పళాంటలు పెతుకులు తినలేక నువ్వేమైపోయావో అనీ అస్తమానూ నిన్నే తలచుకుంటుండేవాగు. పరీక్ష తప్పావు గదూ! 'నిష్కారణంగా డబ్బంతా బూడిద పాలయిందిగదా!' అన్న బాధతో నాల్గు మాటలన్నారేకాని, నీమీద్ద నేమలేక అలా అన్నారుట్రా! బాబూ! నలుగురు ఆడపిల్లలూ ఒక్కడివి పుట్టావునువ్వు. నువ్వెక్కడికైనా పోయావంటే ఇల్లంతా చిన్నబోతుంది. అట్లాంటి అఘాయిత్యం కానిచేశావో, మరి యీ జన్మకు మీ అమ్మను చూడలేవనుకో;" అంది.

"ఔనమ్మా! నేనిన్నేళ్లు చదివాను గదా! ఎప్పుడన్నా పరీక్షలో తప్పానా? ఒక్కసారి పరీక్షలో తప్పినందుకే నాన్నగారు నన్నిట్లా అనరాని మాటలుఅంటున్నారుకాని,పట్నంలో కొందరు డబ్బుకలవాళ్లి అబ్బాయిల నెరుగుదును. వాళ్లు మహమ్మద్ ఘోరీలూ, గజనీలూనూ! ఒక్కో పరీక్షకూ కనీసం అయిదారుసార్లన్నా దండయాత్ర చేస్తుంటారు!" అన్నాడు విశ్వం-తినను తానే సమర్థించుకుంటూ.

ఆ పల్లెటూరి యుసలాపిడకు ఈయుహమ్మద్ ఘోరీ ఎవరోళ్లో? గజనీ ఎవరోళ్లో ఎట్లా తెలుస్తుంది!

"వాళ్లు డబ్బుకలవాళ్లు కాబట్టి ఒక్కో తరగతి ఎన్ని పుస్తకాలు చదివినా చదవగలరు. ఇక్కడ మీ నాన్నగా రొక్కరేతేవాలి! ఇట్లా పుట్టెడుఖర్చు. వచ్చేచుట్టనూ, పోయేచుట్టనున్నా. ఇందులోనే పురుగ్లూ, రోగాలూ, చావులూ చూసుకోవాలి. ఔనా? పోనీ, మీ నాన్నగారికి ఉద్యోగమా? సద్యోగమా? ఎక్కడన్నా పెళ్లో, శ్రాద్ధమో ఉంటే వెడతారు. అది లేనినాడు నీతారామాభ్యాన్నమట అంటూ అక్షయపాత్రాలాసు. ఏదో కొద్ది జాగ్రత్తగా చదువుకోరా! నాయనా! నువ్వేదో ఉద్యోగాలు చేసి, ఊళ్లేలి, మా నెత్తిమీద మేరుపర్వతం ఎత్తుతావని మేమందరంవూ, పుట్టెడాశలు పెట్టుకున్నా!...ఏదోలే! మీ నాన్నగారికి నేను నచ్చచేబుతాకదూ! మా అమ్మే! నువ్వు మనస్సులో ఏవీ బాధపడకోక!...అంది తల్లి.

ఆ రాత్రికి భోజనాలదగ్గర—

తండ్రికోడుకు లిద్దరూ ఒక్కసారే కూర్చున్నారు. పప్పుమీదకు నెయ్యి అడిగాడు విశ్వం. తల్లి "అయిపోయిందిరా! రేపు ఎవళ్ళదగ్గరన్నా ఓ పావు సేరు తీసుకుంటానుకదూ! ఈ పూటకు ఎట్లాగో యింత ఎంగిలిపడు;" అని నచ్చజెప్పింది. కొడుకంటే-ఆ తల్లికి ఇంత భయమెందుకో తెలీదు. శాస్త్రిగారు లోపల్లోపల విసుక్కున్నారు.

భోజనం ఆఖరు కొచ్చింది. తల్లి మజ్జిగపోశింది. పల్లెటూరు మజ్జిగ. చిక్కగా రుచిగావుంటుంది.

"పెరుగులేదూ?" అన్నాడు విశ్వం విశ్వం విధవక్కగారు వెంటనే "లేదు" అని జవాబిచ్చారు.

"పల్లెటూళ్ళో ఇంత నేతి చుక్కకూ, పెరుక్కూ కరువొచ్చి పడిపోయిందా ?" అని రుసరుసలాడాడు విశ్వం. శాస్త్రిగారికి ఒళ్లు మండుకొచ్చింది. "పల్లెటూరు ! పల్లెటూరు! అని విసుక్కుంటావేం అక్కడకు పట్నంలో నే పుట్టి పెరిగినట్టు. పల్లెటూళ్ళల్లో మాత్రం డబ్బు పోయకుండా నెయ్యి పెరుగూ దొరుకుతాయనుకుంటున్నావా ? మహా అర్థించి పెట్టేవాడికి వుండరు నీబోడిదర్జా ! పరీక్షగుండు సున్నే చుట్టినందుకు నోరుమూసుకూర్చోక అధికారం చలాయిస్తావేమిటి ? అన్నారు,

విశ్వం తండ్రివైపు కొరకొర చూచి భోజనం వదిలివేసి, చేతులు కడుక్కుని, పోయి అరుబయట (అది వేపచెట్టుకాలం కనుక) వేపచెట్టుక్రింద మంచం వేసుకొని పడుకున్నాడు.పందుపెన్నేలా అతనికి చక్కలిగింతలు పెట్టినట్టులేదు. ఉహూ! ఏకో విచారంతో అతనికి నిద్రపట్టడంలేదు.

అస్తమానూ ఈముసలాయన నామీద విరుచుకు పడతారేం? ప్రపంచంలో పరీక్షతప్పింది నేనొక్కణ్ణేనా ? ఐన దానికి, కానీ దానికి ఆయన ముప్పెయి ఎనిమిదవ అక్షాంశరేఖ దాటివస్తారెందుకూ? అక్కడ కొరియన్లకు మిత్రరాజ్య సమితిన్నావుంది. పోయి మోర పెట్టకోవడానికి ఇక్కడ నాకెవరున్నారు? అమ్మకు నామీద అభిమానమే? కాని ఆముసలాయన 'ఘోరీ' ముందుఅమ్మమాత్రంఏం చెయ్యగలదు? ఉహూహూ! ఈయింటో ఇక నేనుండలేను. బుణాలు బంధరూపేణ పకుపత్తి సుతాలయః అన్నారు. ఈ ఇంటికీ నాకు రుణం తీరిపోయింది. అనుకున్నాడు విశ్వం.

విశ్వం అరాత్రింతా ఇందుమించుగా శివరాత్రి జాగరణ చేశాడు.

తెల్లవారింది ఏదో ఊళ్ళో, ఎవరి యింట్లోనో తద్దినం పెట్టడానికి శాస్త్రిగారు బయలు దేరారు. వీధి అరుగుమీద కూర్చుని పెపీరెజదుతో గడ్డంగీసుకుంటూన్న కొడుకును చూచి ఆశ్చర్యపోయారు.

ఇదేమిట్రా ! బ్రాహ్మణ కొంపలో ఈమంగళి పనేమిటి ? ఎవరన్నా విన్నా నవ్వుతారు. ఏకాదశితోక్షేరం చేసుకోవడమే తప్ప; అది చాలక, కొంపలో ఈ అప్రాచ్యపు పనులు కూడానా? కుడీ, ఎడమా అంటూ భేదం వుండొద్దూ! ఛీ ! చదువుకోసం నిన్నా పట్నానికి పంపినందుకు మాకు మంచి శాస్తి చేస్తున్నావురా, సుపుత్రుడా! అని రుసరుసలాడుతూ వెళ్ళిపోయారు.

విశ్వం-గడ్డం గీసుకుంటూనే, నల్లి బోలున్న తండ్రిగారివంక కొరకొర చూచాడు. ఆ మాడటంలో పళ్లు పటపట కొరికాడు. గడ్డంతెగి యింత నెత్తురు కారింది. ఇంత పటికఉప్పు తగిలించాడు. మరింత మండింది. త్వరత్వరగా తుంరకర్మ ముగించుకొని, ముఖంకడుక్కున్నాడు విశ్వం.

"ఇవ్వాల్టిదో ఈ యింటికీ నాకూ రుణంతీరిపోయింది!" అని ఒక్కకేక పెట్టాడు. తన బట్టలు ఓచిన్న సూట్‌కేసులో సర్దుకుని, వీధిసమ్మంవరకూ వచ్చాడు. అతనితల్లీ, విధవ అక్కగారూ, నెత్తెలూ ద్వారబంధానికి అడ్డుగా నిల్చున్నారు.

"ఛీట్! ఈ యింట్లో వుండనంటే వుండను. నన్ను మీరంతా తోటకూరలోపురుగుల్ని రులపరించినట్టు రులపరించేస్తున్నారు. నే నేపే ఆడముండనుకాను. మూతిమీద మీసంవున్న మగాణ్ణి! నేనేం చేతులకు గాజులు తొడిగించుకోలేదు!" అని విశ్వం ఉత్తరకుమ